ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 07, మార్చి 2025 16 పేజీలు






## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలి

- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్

IIవ పేజీలో...

# తుమ్మల ఇలాఖాలో.. సెకెండ్.. పవర్ సెంటర్

**అమాత్యుని తనయుని రాజకీయ అడుగులు**

**మనసులు నొచ్చుకుంటున్న సీనియర్లు**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాకాలో ఇటీవల తెరపైకి వచ్చిన సెకండ్ పవర్ సెంటర్ జిల్లా రాజకీయాల్లోనే చర్చనీయాంశమైంది. అమాత్యుని తనయుడు అయిన తుమ్మల యుగంధర్ వేగంగా కదుపుతున్న రాజకీయ అడుగులు ఎటువైపు దారితీస్తాయోనని అనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తుమ్మలే తన రాజకీయ వారసుడిగా యుగం ధర్‌ను నిలపాలనే వ్యూహాంలో భాగంగానే యుగంధర్ అడుగులు వేస్తున్నారా లేక తానే సొంతంగా రాజకీయ నిర్ణయం తీసుకున్నాడానేది భవిష్యత్తు తేల్చాల్సిఉంది. యుగంధర్ ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గ కేంద్రంగా అసెంబ్లీ వర్గాన్ని కేంద్రంగా తీసుకొని తన సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటునే, మరోవైపు జిల్లాలోని తన తండ్రిని అనుసరించే నేతలతో సైతం సంబంధాలు కలుపుకుంటూ పోతున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :





తుమ్మల రాజకీయ అడుగులకు సమాంతరంగా యుగంధర్ కొత్త సెటప్‌లు ఏర్పాటు చేసుకోవడం వెనుక అంతర్యం ఏమిటో కాంగ్రెస్ సీనియర్లకు అంతుపట్టడం లేదు. జిల్లాలో ఇప్పటివరకు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అలాగే కొత్తగూడెం మాజీ మంత్రులు కోనేరు నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు వారసులు ఎవరు రాజకీయాల్లో అంతగా రాణించలేకపోయినప్పటికి వాళ్ల కుటుంబాలకు తలనొప్పి తెచ్చిపెట్టారు. ఈ జిల్లాలో కుటుంబ వారసత్వ రాజకీయాల్లో వెలుగొందిన వారు ఎవరు లేరు.ఇదే సమయంలో యుగంధర్ ఏ మేరకు రాణిస్తాడు అనేది ఓ ప్రశ్నగా మిగిలిపోయింది. ఇప్పటికే యుగంధర్ కాంగ్రెస్‌లో పాత, కొత్త కాంగ్రెస్ నేతలను సయోధ్య పర్చి వారిని ఒక గాడిలో పెట్టే ప్రయత్నం మాత్రం చేయడం లేదనే విమర్శ ఉంది.తనను ఫాలో అయ్యే నేతలతో మాత్రమే ఆయన అంటగాకుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

2వ పేజీలో...



# గ్రామాలు విడిచి వెళ్లండి

**మావోల హుకుం**

**ప్రజాకోర్టులో అదేశాలు తుస్వాల్ పంచాయతీ చెందిన ఎనిమిది కుటుంబాలు**

**తుల్తులి ఎన్‌కౌంటర్‌కి బాధ్యులను చేస్తూ ఆదేశాలు..**

**భయంతో గ్రామం విడిచిన ఆదివాసీలు..**

**దంతెవాడ జిల్లా బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

చర్ల : మార్చి 6, (ప్రభాతవార్త)
చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో ఎనిమిది మంది ఆదివాసీ కుటుంబాలను గ్రామ బరిష్కరణ చేస్తూ మావోయిస్టులు హుకుం జారీచేయడం సంచలనం కలిగించింది. ఈ ఘటనకు సంభందించిన వివరాలు ఇలా వున్నాయి. బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుస్వాల్ పంచాయతీ







2వ పేజీలో...




8వ పేజీలో...

# శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు



- కల్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలి
- పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి
- ఈ నెల 31లోపు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి
- భక్తులు గోదావరి లోపలికి వెళ్ళకుండా పటిష్ట చర్యలు
- 2వేలమంది పోలీసులచే మూడంచెల భద్రత
- ప్రముఖుల కోసం మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేయాలి
- వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలి
- 24 గంటలు వైద్య సేవలు అందించాలి
- ఆటోచార్జీలు, ఆహారంపైన వసూలు చేసే అధిక ధరలు నియంత్రించాలి

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్స వాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా

# తుమ్మల ఇలాకాలో సెకండ్ పవర్ సెంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

– జిల్లాలో తుమ్మలకు ఒక బ్రాండ్ ఇమేజ్ –

తుమ్మల నాగేశ్వరరావు ఈ పేరు బహుశా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే పరిచయం అక్కరలేని విధంగా తన ప్రస్థానాన్ని స్థాపించుకున్నారు. ఎప్పుడో 1980వ దశకంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు అనుంగు శిష్యునిగా రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. ఇటీవల 2023 శాసనసభ ఎన్నికల్లో తాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌పై సాధించిన అఖండ విజయం తుమ్మల ఏంటో చెప్పకనే చెపుతుంది. తనను విమర్శించిన నోళ్లతోనే పొగిడేలా పరిస్థితులు తీసుకురావడం తుమ్మలకు రాజకీయాలతో పెట్టిన విద్య. ఎన్టీఆర్ మంత్రి వర్గంలోనూ, ఆ తరువాత ఆయన అల్లుడు, నేటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆనక తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలోనూ స్థానాలు దక్కించుకొని నలుగురు సీఎంలతో కలిసి పనిచేశారు. దీంతో ఆయనకు ఎంతటి రాజకీయ ప్రాధాన్యత ఉందో ఇంతకు మించి చెప్పక్కర లేదు. నాలుగు సందర్భాలలోనూ వివిధ పోర్ట్ పోలియో శాఖల్లో మంత్రులుగా పనిచేసి సమర్థవంతమైన నేతగా పేరు తెచ్చుకున్నారు. ఇంత వరకూ ఒక ఎత్తయితే తుమ్మల తనయుడు డా. యుగంధర్ రాజకీయ ప్రస్థానం ఇప్పుడు చర్చకు తావిస్తోంది. తండ్రి వయసు మీద పడటం ఒక అంశమైతే, రాబోయే కాలంలో సత్తుపల్లి నియోజకవర్గం జనరల్ అయితే తన సొంత గడ్డ, తన తండ్రి రాజకీయ ఓనమాలు నేర్చుకున్న సత్తుపల్లి గడ్డపై తుమ్మల యుగంధర్ శాసనసభకు పోటీ చేసే యోచనలో ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. పరిస్థితులు మరోలా ఉంటే ఖమ్మంలోనైనా తాను పోటీ చేసే అవకాశం ఉందన్న చర్చ కూడా మరో విధంగా ఉంది. అలాగే జిల్లాలో నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయం నడుపుతున్న తుమ్మల తన రాజకీయ పేరు ప్రతిష్టలను తనకు అనుకూలంగా మలుచుకొని జిల్లాలో బలమైన శక్తిగా ఎదగాలనే ఆలోచనలో యుగంధర్ ఉన్నట్లు తెలుస్తోంది.

తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ ప్రస్థానంలో విమర్శించిన నోళ్లతోనే సలాం కొట్టించుకున్న నేర్పరి. రాజకీయాలను గౌరవిస్తూనే మరో విధంగా రాజకీయాల్లో దొంగ రాజకీయ నాయకులు, దళారులు, ప్రజలను దోచుకునే వారు, అరాచక శక్తులు, తప్పుడు కేసులతో ప్రజలను, ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేసే వారు రాజకీయాలకు అనర్హులనే పదే పదే చెప్పే తుమ్మల తన రాజకీయ జీవితమంతా పవర్ సెంటర్‌గా పనిచేసేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి వైభవం అనేలా ఉంటుంది పరిస్థితి. తాను ఏ పార్టీకైనా రాజీనామా చేశాడంటే ఆ పార్టీ కోలుకోవడం చాలా కష్టమనే చర్చ ప్రజల్లో ఉందనే ఉంది. అంత పేరున్న తుమ్మల ఏనాడూ ఆరోపణలు ఎదుర్కోనలేదు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఆయన తనయుడు ఖమ్మం నియోజక వర్గంలో పర్యటనలు చేస్తూ తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా రాబోతున్నట్టు చెప్పకనే చెపుతున్నాడు. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ యుగంధర్ పేరు మార్మోగింది.. సరిగ్గా పోయిన పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా తుమ్మల యుగందర్ పోటీ చేస్తారన్న చర్చ జరిగింది. కాంగ్రెస్ తన ఎంపీ అభ్యర్థిని ప్రకటించే వరకూ భట్టి విక్రమార్క సతీమణి పేరుతో పాటు తుమ్మల యుగందర్ పేరు పదే పదే వినిపించింది. ఈ పరిస్థితుల్లో యుగందర్, మల్లు నందిని పేరు కాకుండా రామసహాయం రఘురామి రెడ్డి పేరు తెరమీదకు వచ్చింది అభ్యర్థి పేరు ఖరారు కావడమే తరువాయి గెలుపు నల్లేరుబమీద నడకేనని రాజకీయ పరిశీలకులు భావించినట్టుగానే ఆర్‌ఆర్‌ఆర్ గెలుపు సంచనాలకు కేంద్ర బిందువు అయింది. కాగా ప్రస్తుతం తుమ్మల యుగందర్ పర్యటనలో సీనియర్లు, జూనియర్లు, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ నేతలు అందరూ కలుస్తున్నా మనుషులు మాత్రమే కలుస్తున్నారా..? లేక మనసులు కూడా కలుస్తున్నాయా..? అనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాలు అనేక ఒడిదొడుకులు ఎత్తు పల్లాలు వారితో పాటు రాళ్ల రప్పల ముళ్లపొదలను దాటుకుంటు ఏ మేరకు యుగంధర్ తమ రాజకీయ ప్రస్థానాన్ని ముందుకు తీసుకువెళ్తారో వేచి చూడాల్సిందే.

# మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

అవును అని అనలేని లోకంలో
కాదనలేని మీ గొప్పతనం

తప్పులెన్నో చేసిన పోనిలే.. అంటూ
అందరికీ ప్రేమనుపంచే
మీలోని అమ్మతనం

ప్రతి ఒక్కరి కడుపు బాధని
తీర్చగలిగే కమ్మదనం

బాధలెన్నో ఉన్నా
నవ్వుతున్న మీ నిండుతనం

అమ్మగా అక్కగా చెల్లిగా మరి ఆలిగా
మీతో ముడిపడిన ప్రతి బంధం అద్భుతం

పరిస్థితి ఏదయినా
ఎదురీదుతూ ఎదుగుతున్న
మీలోని ధీరగుణం

పుస్తకాలూ నేర్పలేని
జీవిత పాఠాలు ఎన్నెన్నో
నేర్పుతున్న మీ జ్ఞానం

లక్ష్యం ఎంత పెద్దదయినా
సహనంతో గెలుస్తూ లోకానికి మీ
ఉనికిని చాటుతున్న మీ నైజం

ప్రతి రంగం మీ రాకతో
చేసుకుంది సంబరం
మీ ప్రతిభని చూసి
మురిసిపోతుంది అంబరం

ఓ సుగుణాల మహిళ
మీకే మా వంతనం.. మీకే మా వందనం
మహిళ దినోత్సవ శుభాకాంక్షలు
హ్యాపీ ఉమెన్స్ డే

**జెపి ఇమ్మాన్యూయేల్**



# విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 06 ప్రభాతవార్త :*

పదవుల నిర్వహణలో మహిళలే సమర్థవంతంగా రాణించగలుగుతారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అధ్యక్షతన ముందస్తు మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ లో మహిళా అధ్యాపకులు ఉన్నారని అందువలన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మహిళా అన్ని రంగాలలో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అన్నారు. విశిష్ట అతిదిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మల్టీ టాస్కర్స్ అన్నారు, మహిళ లు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలి అన్నారు, విజయానికి షార్ట్ కట్స్ లేవు అన్నారు, తెలివితేటల జాగ్రత్త గా వాడుకోవాలి అన్నారు, విజయ పథాన్ని ఎంజాయ్ చేయాలని అన్నారు, తల్లితండ్రులను మరువవద్దని అన్నారు, ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతీయ యువత ఉందని అన్నారు, భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాలి అన్నారు. విజయం ఒక మానసిక స్థితి అన్నారు.

# చైర్మన్ మా గోడు పాటించుకోరా

**మార్కెట్‌లోకి అనుమతించాలని రైతుల ధర్నా**

*మహబూబాబాద్ బ్యూరో , మార్చ్ 6,ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అని చెబుతూ మరో వైపు అందుకు భిన్నంగా వ్యవహారిస్తు అధికారులు రైతులను తీవ్ర ఇబందులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్కు రైతులు గురువారం తమ సరకులను తీసుకరాగా మార్కెట్ అధికారులు రేపు సెలవు ఉందని లోనికి అనుమతించక పోవడం తో రైతులు ఆగ్రహించి మార్కెట్ ఎదుట ధర్నాకు దిగారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇప్పుడు మార్కెట్ బంద్ అంటే ఎలా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిలో మీటర్ మేర మిర్చి సరకు లోడు తో వచ్చిన వాహనాలు నిలిచి పోయాయి. సంవత్సర కాలంగా ఎన్నో అటుపోట్ల ను ఎదుర్కొని పంట పండించి తీరా మార్కెట్ కు తీసుకొస్తే మార్కెట్ బంద్ అంటూ తాళం వేయడం విడ్డురంగా ఉందని తాము దూర ప్రాంతాల నుండి వచ్చామని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి వివరణ : మిర్చి సరకు గురువారం అధికంగా రావడం తో మార్కెట్ యార్డ్ సరిపోక పోవడం, నిన్న మొన్న వచ్చిన సరకు కంట కాకపోవడం, మార్కెట్ లో స్థలం సరిపోక పోవడం తో గేటు కు తాళం వేశామని తెలిపారు.

# గ్రామం విడిచి వెళ్లండి

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిధిలోని ఎనిమిది కుటుంబాలకు చెందిన వ్యక్తులు పోలీస్ ఇన్ఫార్మర్లుగా మారి మావోల కదలికలపై పోలీసులకు సమాచారం ఇస్తున్నారని వీరి సమాచారం మేరకు తుల్తులి ఎన్ కౌంటర్ జరిగిందని ఈ ఎన్ కౌంటర్ లో పెద్ద మొత్తంలో పార్టీకి నష్టం వాటిల్లిందని మావోయిస్టు నిర్వహించిన ప్రజాకోర్టులో వెల్లడించారు. అందుకే వీరిని గ్రామం విడిచి వెళ్లాల్సింది హెచ్చరిస్తున్నామని మావోయిస్టు తూర్పు బస్తర్ డివిజన్ కమిటీ తెలిపింది.. మావోయిస్టులు మమ్మల్ని గ్రామం విడిచి వెళ్లాల్సిందిగా అదేశించారని ప్రాణభయంతో గ్రామం విడిచి వెళ్తున్నామని గ్రామస్తులకు తెలిపారు. మావోల చర్యలతో గ్రామస్తుల్లో అందోళన నెలకొంది. మావోయిస్టుల చర్యలతో దంతెవాడ పోలీసులు అప్రమత్తం అయ్యారు.

**మావో చర్యలకు భయపడవద్దు**
**తగిన భద్రత కల్పిస్తాం..**
**జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్**

దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఈ ఘటనపై స్పందించారు. నక్సల్ ఆపరేషన్ పెద్ద సంఖ్యలో వారు చనిపోతున్నారని ఇప్పటికే అనేక మంది మావోయిస్టు లొంగిపోయారని చత్తీస్‌గఢ్ లో మావో ఉద్యమానికి అంతిమ ఘడియలు దెగ్గర పడ్డాయని వీటన్నటినీ జీర్ణించుకోలేని మావోయిస్టులు అమాయక అదివాసీలపై ఇన్ఫార్మర్ ముద్రవేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. మావోల చర్యలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అటువంటి ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తగిన భద్రత కల్పిస్తామని అయన బరోసా కల్పించారు.

# ఎల్‌ఆర్‌ఎస్ పై 25 శాతం రాయితీ కల్పన

**ఈనెల 31లోపు దరఖాస్తుదారులకు అవకాశం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మార్చి 31 లోపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్, పట్టణ ప్రణాళిక, పంచాయతి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, పంచాయతిల పరిధిలో పంచాయతి అధికారులు సమన్వయంతో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31 లోపు ఎల్. ఆర్. ఎస్ ప్రక్రియకు చెల్లించు మార్కెటింగ్ ఫీజు చెల్లిస్తే దరఖాస్తు దారులకు 25 శాతం రాయితి అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులు ఎల్‌ఆర్‌ఎస్ సిటిజన్ యాప్ https://lrs.telangana.gov.in నుండి చెల్లింపు చేసిన దరఖాస్తు దారులకు మాత్రమే ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, పంచాయతి కార్యాలయ ఏఓ బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

**కేసుల ఆన్లైన్ ఫైలింగ్ పై శిక్షణ**

**జిల్లా జడ్జ్, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని, మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి గారు అన్నారు. రిసోర్స్ పర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి గంధం వెంకటేశ్వర్లు మృతి





*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

మండలంలోని పినపాక గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి గంధం వెంకటేశ్వర్లు (83) బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటీవల ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో కుటుంబసభ్యులు వారం రోజుల క్రితం ఖమ్మంలోని ఓ సూపర్ సెస్పాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు, అక్కడ చికిత్స పొందినా ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో మరో ఆసుపత్రికి తరలించారు. అక్కడ మూడురోజుల పాటు మృత్యువుతో పోరాడి బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు సంతానం. వెంకటేశ్వర్లు ఇరిగేషన్ శాఖలో పని చేసి 20 సంవత్సరాల క్రితమే స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఆయన తన స్వగ్రామం పినపాకలోనే నివాసం ఉంటున్నారు. పిల్లలు ఉన్నత క్యాడర్‌లో పనిచేస్తూ ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నా వారికి వద్ద మాత్రం కొద్ది రోజులు మాత్రమే ఉండేవారు. తిరిగి పినపాకనే వచ్చేవారు. ఆయనకు పినపాక ఉంటే అంత ప్రేమ. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా ఉండేవారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడుగా వెంకటేశ్వర్లుకు పేరొంది. ఆయన మొదటి కుమారుడు మల్లికార్జునరావు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఐదేళ్ల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు., అప్పటి నుంచి వెంకటేశ్వర్లు మనస్థాపంతో ఉండేవారు. ఆయన రెండో కుమారుడు విజయబాబు మహబూబాబాద్ జిల్లా కురవి కేంద్రంగా ఎస్‌ఆర్‌ఎస్‌పి ఇరిగేషన్‌శాఖలో డిఇగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతదేహాన్ని మున్నూరుకాపు ప్రముఖ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి దేవేంద్రం, జగన్‌మోహన్‌రావు, పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు వి.వెంకటరెడ్డి పలు పార్టీల, సంఘాల నాయకులు, తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. గురువారం మధ్యాహ్నం వందలాది అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

## డిగ్రీ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ 1, 3, 5 ఫలితాలలో నేలకొండపల్లి గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ డిగ్రీ కళాశాల నుండి మంచి ఫలితాలు సాధించారని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లో స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ ఎస్.జి.పి.ఎ లో 10 పాయింట్స్ కు ఐదవ సెమిస్టర్ లో బి. యస్సీ లైఫ్ సైన్స్ విభాగం నుండి కె.సాయి హితేష్ 8.13, బి. వెన్నెల 8.10, బి. ఎ విభాగం నుండి టి.నవ్య 7.11, బి. కృష్ణవేణి 6.82, షేక్ ఉమర్ ఫరూక్ 6.32 , బి.కామ్ విభాగం నుండి ఎమ్.అఖిల7.07, ఆర్ .అనూష 6.56, బి. ఎస్సీ ఫిజికల్ సైన్స్ విభాగం నుండి. భార్గవ్ 6.96, వి. అనూష 6.94 పాయింట్లు సాధించారన్నారు. మూడవ సెమిస్టర్ లో బిఎస్సీ ఫిజికల్ సైన్స్ విభాగం నుండి ఎమ్.రామ్ ప్రసాద్ 7.87, బి. యస్సీ లైఫ్ సైన్స్ విభాగం నుండి పి.త్రివేణి 7.86, బి.కామ్ విభాగం నుండి ఎ. లిఖిత 7.13, సి.హేచ్.ఉదయ్ భాస్కర్ 7.09, బి. ఎ విభాగం నుండి ఎ.భవాని 6.84 పాయింట్లు సాధించారన్నారు. ఒకటవ సెమిస్టర్ లో బి. ఎస్సీ ఫిజికల్ సైన్స్ విభాగం నుండి ఎస్కే రిజ్వానా 8.18, ఎస్.నాగనవ్య 8.11, బి. యస్సీ లైఫ్ సైన్స్ విభాగం నుండి డి.శిరీష 7.04, బి.ఎ విభాగం నుండి జి.హర్షిత 6.94, బి.కామ్ విభాగం టి.నాగమల్లేశ్వరి 6.15 పాయింట్లు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల కళాశాల ఎడమిక్ కోఆర్డినేటర్ డా. ఎస్. నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు తెలియజేసినారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం



*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. గురువారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఆకర్షితులైన ప్రజలు అనుకూలంగా ఓట్లు వేసి అధికారాన్ని ఇచ్చారు. అయితే గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, షేక్ నన్నేసాహెబ్, పులి వెంకట నర్సయ్య, మేడి భిక్షం, కట్టా దరగయ్య, గండమాల ఆనందరావు, కర్లకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పరుపుల ఫ్యాక్టరీ దగ్ధం రూ. 30 లక్షలకు పైగా ఆస్తి నష్టం..





*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో గురువారం సాయంత్రం పరుపుల ఫ్యాక్టరీలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించడంతో అగ్నికి ఆహుతైంది. ఈ మంటల్లో దాదాపు రూ. 30 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు పస్తం మద్దిరామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లాడలోని కొత్తగూడెం రోడ్డు వైపు ఉన్న కనకదుర్గ దేవాలయం సమీపంలో పరుపులు ఫ్యాక్టరీ ఉండగా మూడు గంటల సమయంలో ఒక్కసారే విద్యుత్ వైర్లు తెగి, మంటలు రాగా ఒక్కసారే ఫ్యాక్టరీలో వ్యాపించడంతో పరుపులు తయారుచేసే ముడి సరుకులతో పాటు పరుపులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని మాపక సిబ్బంది వచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో పరుపులతో పాటు వాహనాలు కూడా దగ్ధమయ్యాయి. పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*



చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు మండలంలోని పరిధిలోని అన్ని ప్రభుత్వ జెడ్పి హై స్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక పరీక్షా సామగ్రిని (ఎగ్జామ్ కిట్స్) చేతన ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ దొడ్డ సీతారామయ్య, స్థానిక ఎంఇఓ బి.చలపతిరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు పరీక్ష సమయంలో ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## శుద్ధజలం వృథా..పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**మల్లేపల్లి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద లీకవుతున్న పైపులైన్**

**ఎక్కడా చుక్కనీరు వృథా కావొద్దంటున్న కలెక్టర్ మాటలు పట్టించుకోని వైనం**

**తక్షణమే నివారించాలంటున్న గ్రామస్తులు**





*కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) :*

వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఎక్కడా తాగునీరు చుక్క కూడా దుర్వినియోగం కాకుండా చూడాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశించినా మల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి మాత్రం కలెక్టర్ చెబితే వినాలా..? అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. అందుకు నిదర్శనం గ్రామంలోని మంచినీటి ట్యాంక్ వద్ద పైపులైన్ నెలల తరబడి లీకవుతున్నా కనీసం కన్నెత్తి చూడకపోవడంతో శుద్ధజలం కాస్తా మట్టిపాలవుతుంది. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ వద్ద పైపులైన్ లీకవడంతో మొత్తం బురద మయంగా మారి ఆ ప్రాంతం మొత్తం ఫంగస్ పెరిగిదుర్వాసన వెదజల్లుతుంది. ప్రతి నెల వాటర్ ట్యాంక్ మూడు సార్లు శుభ్రంచేయాలని నిబంధనే ఉన్నా అవేమి పట్టనట్లు వ్యవహరించడంపట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరాపై జిల్లా పంచాయతీ అధికారులు బుధవారం నేలకొండపల్లిలో సమావేశం నిర్వహించి చెప్పినా సదరు కార్యదర్శి పట్టించుకోకపోవడం, ప్రత్యేకాధికారి పర్యవేక్షణ లేకపోవడంతో తన ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్షణమే విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రెండవ జోన్ ఆయకట్టుకు సాగర్ జలాలు నిలిపివేత

*కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) :*

సాగర్ రెండోజోన్ ఆయకట్టుకు నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదల నిలిపివేశారు. గురువారం నాటికి పాలేరు జలాశయం నీటిమట్టం 23 అడుగులకు గాను 16 అడుగులు మాత్రమే ఉంది. దీంతో నీటి మట్టం పెంచేందుకు ఒక్కరోజు నీటి విడుదల నిలిపివేసినట్లు డీఈ మధు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి జోన్ నుంచి జలాశయానికి 5800 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని, శుక్రవారం (నేటి) సాయంత్రానికి జలాశయంలో నీటిమట్టం 18.5 అడుగులకు చేరే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. కాగా పాలేరు పాత కాలువకు 200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కోలిండియా పోటీల్లో విజేతలకు సన్మానం



*రుద్రంపూర్, మార్చి 6 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా డబ్ల్యూఈపెస్ గేమ్స్ జనరల్ కెప్టెన్ కందుకూరి నాగమోహన్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారిణులకు సన్మానం చేశారు. మహిళా దినోత్సవం పునస్కరించుకొని ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఇందులో మెడల్స్ సాధించిన మాన్విత, సుష్మాలను శాలువ కప్పి సత్కరించి రజాక్ మాట్లాడుతూ... సింగరేణి తో పాటు పబ్లిక్ సెక్టార్లనుంది కూడా ఎన్నో మెడల్స్ తీసుకురావడం జరిగింది. ఇది మన సింగరేణి లందరికీ గర్వకారణం అని తెలియజేస్తూ, గోల్డ్ , సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ తీసుకువచ్చిన వారందరికీ అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుడిగ రాజేశ్వర్ రావు , మోహన్ రెడ్డి గ, నాగుల శంకర్ , భీముడు గ రీళిలి రెడ్డి , శ్రీనివాస రెడ్డి గ సంగా రావు , గులాం గౌస్ ,మల్లికార్జున్ , వినోద్ , అశోక్ , గూడూరు మల్లికార్జున్ ,అజ్మీరా మహేష్ , అర్జున్ , ఈశ్వర్, సిద్ధేశ్వర్, సందీప్మరియు క్రీడాకారులు ,విగిగేది ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రాచలంకు 28 నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరు

**-లో వోల్టేజీ సమస్యలకు చెక్**
**-10 ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చిన విద్యుత్ శాఖ అధికారులు**
**-వారం రోజుల్లో మిగతావి అమర్చేందుకు సన్నాహాలు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఇటీవల భద్రాచలం పట్టణంలోని పలు కాలనీల్లో లో వోల్టేజీ సమస్య నెలకొంది. విషయాన్ని గమనించిన స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పై స్థాయి అధికారులకు నివేదించగా భద్రాచలంకు రూ.1.5కోట్ల వ్యయంతో 28 నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేశారు. ఈ తరుణంలో 10 ట్రాన్స్‌ఫార్మర్‌లను అధికంగా లో వోల్టేజీ సమస్య ఉన్న ప్రాంతంలో అమర్చగా మరో 18 ట్రాన్స్‌ఫార్మర్‌లను వివిధ ప్రాంతాల్లో అమర్చనున్నారు. అమర్చిన 10 ట్రాన్స్‌ఫార్మర్‌లను ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్ చేతులమీదుగా ప్రారంభించారు. కాగా ఈ కార్యక్రమంలో డీఈ జీవన్‌కుమార్, ఏడీఈ వేణు, ఏఈ రాజారావు, సిబ్బంది లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎం.ఎన్. ప్రసాద్, ఏడుకొండలు, లైన్‌మెన్ త్రినాధరెడ్డి, శ్రీనివాస్‌లు, ఖలీం తదితరులు పాల్గొన్నారు. వేసవికాలం సమయంలో స్థానిక విద్యుత్ శాఖ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుకు కృషి చేసి లో వోల్టేజీ సమస్యలను అరికట్టడం పట్ల భద్రాచలం వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.






# పెండింగ్ లో ఉన్న ఖాతాలను త్వరితగతిన క్లియర్ చేయాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : ట్రైకర్ మరియు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించి బ్యాంకులో లబ్దిదారులకు సంబంధించిన యూనిట్లు లాగిన్ అయ్యి పెండింగ్ లో ఉన్న ఖాతాలను త్వరితగతిన క్లియర్ చేయాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత బ్యాంక్ అధికారులకు ఆదేశించారు. గురువారం తన చాంబర్లో ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు బ్యాంకర్స్ తో ట్రైకర్ మరియు ఎం ఎస్ ఎం ఈ యూనిట్, గిరిజన నిరుద్యోగ యువకులకు జీవనోపాధి పెంపొందించుట కొరకు సబ్సిడీ ద్వారా సాంక్షన్ చేసిన రుణాలు లబ్దిదారులకు అందే విధంగా బ్యాంకర్లు తీసుకోవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 202021 మరియు 202122 సంవత్సరములో ట్రైకర్ కు సంబంధించిన యూనిట్లు లాగిన్ అయి గ్రౌండ్ చేసిన 70 యూనిట్లను మార్చి 31 నాటికి కంప్లీట్ చేసి లబ్దిదారులకు అందే విధంగా చూడాలని, అదేవిధంగా ఎం ఎస్ ఎం ఈ పథకం కింద లబ్దిదారులకు మంజూరైన యూనిట్లకు సంబంధించి కొన్ని కారణాల వలన బ్యాంకులో పెండింగ్ ఉన్న లోన్ లకు సంబంధించిన లబ్దిదారులకు వాటిని సరిచేసి ప్రతిపాదనలు రాగానే వెంటనే లోన్లు అందించాలని అన్నారు. అర్హులైన లబ్దిదారులను మాత్రం బ్యాంకర్స్ ఇబ్బంది పెట్టవద్దని వీలైనంత తొందరగా అన్ని కంప్లీట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, జేడీఎం హరికృష్ణ వివిధ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# పెన్షనర్‌లు లైఫ్ సర్టిఫికేట్ల కొరకు నమోదు చేసుకోండి



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 2025 సంవత్సరమునకు లైఫ్ సర్టిఫికెట్లు నమోదు చేసుకోని వారు 406 మంది విశ్రాంత ఉద్యోగుల లిస్టు పాత ఎల్ఐసి రోడ్డులో గల ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉన్నాయని ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి.కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఉన్న లిస్టు చూసుకొని లిస్టులో పేరు ఉన్నవారు త్వరితగతిన లైఫ్ సర్టిఫికెట్స్ ను భద్రాచలం ఎస్. టి. ఓ. కార్యాలయముకు అందేలా మీసేవ పోలియో ద్వారా గాని జీవన్ ప్రమాణం ద్వారా గాని పంపించాలని అన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, టి శివప్రసాద్. గోర్స మురళీకృష్ణ. ఎస్.రాజబాబు. పంపన సత్యనారాయణ. నాళం సత్యనారాయణ. చుక్కా రాంబాబు. ఐలయ్య అక్కయ్య బి.రాజు. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాసాని ఐలయ్య సంస్మరణ సభను జయప్రదం చేయండి

**-సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పెద్ద బండిరేవు గ్రామంలో ఈనెల 9వ తేదీన జరిగే సంస్మరణ సభ కొత్తగూడెం డివిజన్ సుజాతనగర్ మండలంలో అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ వాల్ పోస్టర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ఈ నెల తొమ్మిదవ తేదీ సుజాతనగర్ మండలంలో అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాసాని ఐలయ్య పార్టీకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు సోయం వీర్రాజు, శాఖ కార్యదర్శి పాయం హరిబాబు, కనకారావు, రాము, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల నరికివేతను అడ్డుకున్న గ్రీన్ భద్రాద్రి సభ్యులు



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : బుధవారం రాత్రి ఐటిడిఏ రోడ్‌లో గల ఒక గృహ యజమాని, తమ యొక్క గోదావరి వాటర్ పైపు లైన్ కి అడ్డువస్తుందని, పది సంవత్సరాల క్రితం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నాటిన చెట్లను నరకబోతున్నారని తెలుసుకొన్న గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షుడు గోళ్ళ భూపతి రావు, రాత్రి సమయంలో అక్కడకు వెళ్ళి, సదరు గృహ యజమానికి చెట్లు నరకవద్దు అని కౌన్సిలింగ్ ఇచ్చి చెట్ల నరికివేతను ఆపారు. ఈ సందర్భంగా భూపతి రావు మాట్లాడుతూ చిన్న, చిన్న కారణాలు చూపి చెట్లను నరకవద్దని, రోజు రోజుకు పెరిగిపోతున్న వేసవి తాపన్ని తగ్గించేది వృక్షాలేనని వాటిని కాపాడుకుంటేనే మనం, మన బావితరం ఆరోగ్యంగా ఉంటామని, దయచేసి ఎవరూచెట్లను నరకవద్దని, అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే మా దృష్టికి తీసుకొస్తే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకునే వరకు ఊరుకోమని తెలియజేసారు.

# రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సారధి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న ఖమ్మం లో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించబడుతుందని, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భద్రాచలం హెచ్ పి గోడౌన్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కామ్రేడ్ రవన్న విద్యార్థి దశ నుంచి మరణించే వరకు 47 సంవత్సరాలు కఠిన కఠోర రహస్య జీవితాన్ని కొనసాగించాడు.న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా మరణించేవరకు కొనసాగాడని కొనియాడారు. అలాంటి మహోన్నతమైన వీరున్ని స్మరిస్తూ మార్చి 11న ఖమ్మంలో భారీ ప్రదర్శన వర్ధంతి సభ భక్తరామదాసు కళాక్షేత్రంలో ఉంటుందని దీనికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా ఆవునూరి మధు సాదినేని వెంకటేశ్వరరావు, పి. ప్రసాద్, ఝాన్సీ, కోటేశ్వరరావు, గౌని ఐలయ్య, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, భద్రాచలం డివిజన్ నాయకులు కప్పల సూర్యకాంతం, జక్కం కొండలరావు, కోట నాగమణి, రాధమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# 19న జరిగే ఏఐకేఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి



చర్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశం ఈనెల 19న పాల్వంచ మండలం జగన్నాధపురంలో జరుగుతుందని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. చర్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆండ్రు వామన్ రావు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 19న జరిగే రైతు జిల్లా సదస్సులో 26, 27, 28 తేదీల్లో నిజాంబాద్ లో జరిగే రైతు మహాసభల్లో తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చండ్ర నరేంద్ర కుమార్, సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శి జిల్లా సమితి సభ్యుడు అడ్డగర్ల తాతాజీ, నరసింహారావు, రమణయ్య, మహేష్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం పట్ల హర్షం

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు బిజెపి శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు సాధించిన సందర్భంగా బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ .. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపొందడం జరిగిందని, ఒకటి పట్టభద్రులు అంజిరెడ్డి, రెండవది టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య గెలుపొందారని అన్నారు. ఈ విజయంతో ఉపాధ్యాయ సంఘాల్లో బిజెపి పార్టీపై ఉన్న అపారమైన విశ్వాసం నమ్మకం మరింత బలపడిందన్నారు. భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల విజయం కోసం నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనురి రమణ గారు,సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు. ఇర్పా సుబ్బారావు.తరుణ్ రెడ్డి, బంద మధు, శ్రీనివాస చారి, విశ్వనాధం,కుప్ప మాధవరావు, మల్లెల ప్రశాంత్, కొప్పుల సాయి, వినోదు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీలో గురువారంపలువురు చేరారు. తుర్రం రాజు,పెదకం రాజేష్,పాయం బాలరాజు అనే పలువురు ఆదివాసీ యువకులు బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అదనపు ఇన్ చార్జ్ చల్లగుల్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పలువురు బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తట్రెండ్‌ను సృష్టించబోతున్న 'వెరోనిక...'

**- కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో అధునాతన వేడుకల వేదిక**

**- వెరోనిక... వేదికను ప్రారంభించిన డీఎస్పీ రెహమాన్**

కొత్తగూడెం టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:






మహానగరాల్లో ఉండే కొత్త ట్రెండ్.. ఇప్పుడు కొత్తగూడెంకు వచ్చేసింది... అధునాతన పద్దతిలో వేడుకలు నిర్వహించుకునే వారికి... ఓ కొత్త అనుభూతిని కలిగించేందుకు... తమ వేడుకలో మదిలో ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఒక కొత్త వేదిక కొత్తగూడెం వాసులను పలకరించింది. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని మధువన్ హోటల్ ఎదురుగా, శ్రీరామా మెస్ లైన్‌లో నూతనంగా వెరోనిక సెలబ్రేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. గురువారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ చేతులమీదుగా ఈ సెలబ్రేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, ఏదైనా ప్రైవేట్ మీటింగ్‌లు నిర్వహించుకునే వారికి ఇదొక మంచి వేదిక అని అన్నారు. అకేషన్‌కు తగ్గట్టుగా అలంకరణలు చేస్తూ అందరి మదిని దోచుకోవాలని అన్నారు. పెద్ద పెద్ద పట్టణాలు, నగరాల్లో ఇలాంటి సెలబ్రేషన్ థియేటర్‌లు ఉండటం మనకు తెలుసునని, కానీ కొత్తగూడెంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రొప్రైటర్ వీరాచారిని అభినందించారు. అందరికీ అందుబాటు ధరల్లో నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని

**- జిల్లా జడ్జిని కలిసిన నూతన జడ్జి**

కొత్తగూడెం లీగల్, మార్చి 6 - ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా, రంగారెడ్డి జిల్లా కూకట్పల్లి ల లో పనిచేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలను బహుకరించారు.

# మహిళలకు ఆటల పోటీలు

రుద్రంపూర్, మార్చి 6 - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి సేవ సభ్యులకు, కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, ధన్బాద్ సేవా సభ్యులకు, మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి సేవ సభ్యులకు, కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, ధన్బాద్ సేవా సభ్యులకు వారి వారి సేవా సెంటర్లలో, కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిఎం కార్యాలయంలో ఆటల పోటీలను ఎజిఎం (ఫైనాన్స్) కే.హనాసమత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. విజేతలకు ఈ నెల 8వ తేదీన ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్‌లో జరిగే వేడుకల్లో బహుమతుల ప్రధానం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ ఎం.మురళి, కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, కొత్తగూడెం ఏరియాలోని సేవా సభ్యులు అలాగే కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకించండి

**- నాల్గవ రోజుకు చేరిన గుర్తింపు సంఘం పోరాటం**

రుద్రంపూర్, మార్చి 6 - ప్రభాతవార్త:

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సివిల్ డిపార్టుమెంటులో వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసి సివిల్ ఏజిఎం రామకృష్ణ కు మెమొరాండం అందజేశారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ సందెబోయినా శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ... వీ కే ఓ సి నీ ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని అగ్రిమెంట్ ప్రకారం కచ్చితంగా సింగరేణి సంస్థ నే బొగ్గు తీసి సంస్థకి కార్మికులకి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే కొత్త మైన్ లు రాక సింగరేణి సంస్థ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతోంది అని చేతికి వచ్చిన వీ కే ఓ సి నీ సైతం ప్రైవేటు వారికి అప్పగిస్తే పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. యెట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ ను అడ్డుకునీ సంస్థను రక్షించుకునేందుకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ వీరాస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ గట్టయ్య, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి అప్పారావు, సివిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# 11న ఛత్రపతి సంభాజీ మహారాజ్ వర్ధంతి నివాళులర్పిద్దాం

కొత్తగూడెం టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:



ఛత్రపతి సంభాజీ మహారాజ్ 336వ వర్ధంతి సందర్భంగా వీర శివాజీ మహారాజ్ సేన కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈనెల 11న కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో వర్ధింతి వేడుకలను నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు జోగు ప్రదీప్ తెలిపారు. వివేకానంద యువజన సేవాభారతి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ... ధర్మ రక్షణకు తన ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన గొప్ప యోధుడు ఛత్రపతి సంభాజీ మహారాజ్ అని గుర్తు చేశారు. రాజ్య కాంక్షతో తండ్రిని నిర్బంధించి, సోదరుల తలలు తెగనరి ఢల్లీ సింహాసనం అధిష్టించిన ఔరంగాజేబ్ హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన కృరుడని అన్నారు. అలాంటి నీచుడిని ధక్షిణ భారత దేశంలో అడుగు మోపనీయకుండా ముచ్చెమటలు పట్టించి మొగల్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన మహనీయుడని కొనియాడారు. దేశభక్తులు, జాతీయ వాదులందరూ ఈ నెల 11న నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిల్లి రాజేశ్వరరావు, లక్ష్మణ అగర్వాల్, స్వప్న, రాజన్న, దిలీప్, బడే రమేష్, యామిని, గుమలాపురం సత్యనారాయణ, లింగాల విజయ్, అరుణ్, అశోక్, అభిషేక్, గొడుగు శ్రీధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యాహ్న భోజన బిల్లుల సిద్దపాటుపై పరిశీలన

**- జిల్లాలో ప్రభుత్వ ఆన్‌లైన్ విభాగ నిపుణుడు ప్రశాంత్‌రెడ్డి పర్యటన**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 - ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథక బిల్లుల సిద్దపాటు - చెల్లింపుల విషయంలో జ్నాప్యం గమనించిన ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఆన్లైన్ విధానంలో ఒకేసారి నమోదు చెల్లింపులకై చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలను పైలట్ ప్రాజెక్టు జిల్లాలుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితరాణ, విద్యాశాఖ కమిషనర్ నరసింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో చర్చించిన మేర గురువారం తెలంగాణ ప్రభుత్వం ఆన్లైన్ విభాగ నిపుణుడు ప్రశాంత్ రెడ్డి జిల్లాను సందర్శించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు కొత్తగూడెంలో పర్యటించి కావాల్సిన సమాచారాన్ని సేకరించారు. ఆన్లైన్లో చేపట్టవలసిన అంశాలు గూర్చి పూర్తి వివరాలను డిఈవో వెంకటేశ్వరచారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభుదయాల్‌ల నుండి సేకరించారు. రాష్ట్రస్థాయిలో రోజువారి ఎండిఎం ఆప్ ద్వారా నెలా పూర్తవగానే ఒకేసారి జనరేట్ అవుతూ ఏకకాలంలో చెల్లింపులు జరిగేలా ఉన్నతాధికారుల సూచనల ప్రకారం తగురీతుల్లో ఆన్లైన్ మార్పులు చేయనున్నట్లు తెలిపారు.

# మైనింగ్ రంగంలో మహిళా శక్తికి అరుదైన గౌరవం

**- మైనింగ్ లో సత్తా చాటిన అతివలకు సన్మానం**

**- హాజరైన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సింగరేణి సీఎండీ**

కొత్తగూడెం, మార్చి 6 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొగ్గు గనుల్లో పనిచేస్తూ ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ఉద్యోగులు, అధికారులను హైదరాబాద్లో గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి .కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో సింగరేణి సంస్థలో మైనింగ్ అధికారులుగా భూ గర్భ గనుల్లో విధులు నిర్వర్తిస్తున్న మైనింగ్ అధికారులు అంబటి మోనిక (పీవీకే 5 ఇంక్లైన్), అల్లం నవ్య శ్రీ(జీడీకే 11 ఇంక్లైన్)లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేస్తున్న మహిళా అధికారులను సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ప్రశంసించారు. భవిష్యత్ లో సింగరేణి లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**- 8759 మంది హాజరు... 271 మంది గైర్హాజరు**

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 - ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 7212 మంది విద్యార్థులకు గాను 7096 మంది విద్యార్థులు హాజరుకాగా 166 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1818 మంది విద్యార్థులకు గాను 1663 మంది విద్యార్థులు హాజరవుగా 155 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 9030 మంది విద్యార్థులకు 8759 మంది విద్యార్థులు హాజరవుగా 271 మంది గైర్హాజరయ్యారు, ఎక్కడా ఎలాంటి మాస్‌కాపీయింగ్‌కు పాల్పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

**- సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా నీళ్లు విడుదలపై రైతులు హర్షం**

**- బీడు భూములను సాగు భూములుగా తీర్చిదిద్దిన మహనీయుడు కేసీఆర్**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పాలాభిషేకం నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కాలువ వద్ద రైతులు, మరియు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అందరూ కలిసి తమ ప్రాంతానికి వచ్చిన గోదావరి జలాలకు పసుపు, కుంకుమ, పూలు, చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి గోదావరి జలాలతో జలాభిషేకం, పాలాభిషేకం, నిర్వహించారు. అనంతరం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( కేసీఆర్ ) దూర దృష్టితో ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల సంక్షేమం కోసం గోదావరి జలాలు రైతులకు అందించాలనే ఉద్దేశంతో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల మీద ఆధారపడి పంటలు పండించిన రైతులు, వర్షాలు సరిగా లేక తమ పొలాలు ఎండిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని. వీటన్నింటిని గ్రహించిన కెసిఆర్ ఈ ప్రాంత గిరిజన రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి గోదావరి జలాలను ఉమ్మడి జిల్లా ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సరైన వర్షాభావం లేక ఎండిపోతున్న పంట పొలాలకు కాలువల ద్వారా గోదావరి జలాలను రైతులకు అందించగలుగుతున్నారంటే అది కేవలం కేసీఆర్ కృషి ఫలితమే అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులకు నీళ్ళు అందించాలని కేసీఆర్ కృషి చేశారని. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు ఇవ్వకుండా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, ములకలపల్లి, మండలాలకు కూడా లింకు కాలువలు ఏర్పాటుచేసి చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, ( బాబు ) ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మేడా మోహన్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ లు నల్లమోతు వెంకటనారాయణ, భూపతి ధనలక్ష్మి, చంద్రుగొండ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు పూసం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజన్నరావు, మాజీ ఎంపీటీసీలు చాపలమడుగు రామరాజు, నాయకులు సత్తి నాగేశ్వరరావు, నరుకుల్ల వాసు, కిలోత్ శ్రీనివాస్ నాయక్, జానకి రాములు, కళ్లెం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, నాగరాజు, అప్పాజీ, అంచ కృష్ణ, యాకూబ్, బాదుషా, శ్రావణ్, బాబురావు, కారం నరసింహారావు, తదితరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అందరికి న్యాయం చెయ్యాలి

**- ప్రభావిత గ్రామాల కాంట్రాక్టర్లు డిమాండ్**

**పాల్వంచ టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:**



పాల్వంచ లోని కేటీపీఎస్‌కు సంబందించిన బూడిద తోలకాల విషయంలో తీవ్ర అవక తవకలు జరుగుతున్నాయి అని పాల్వంచ కరకవాగు గ్రామానికి చెందిన బూడిద కాంట్రాక్టర్‌లు భట్టు నరేష్, భట్టుఅశోక్ లు ఆరోపించారు. గురువారం పాల్వంచలో బూడిద కాంట్రాక్టర్‌లు అయిన భట్టు నరేష్ మాట్లాడుతూ... పాల్వంచ కేటీపీఎస్‌లో పాండ్ యాష్, ఫ్లయ్ యాష్, బాటం యాష్ లను గతం లో ప్రభుత్వ రిజిస్టేషన్ ఉన్న అందరు కాంట్రాక్టర్లు టెండర్ ప్రక్రియ ద్వారా కాంట్రాక్ట్ దక్కించుకొని ఈ మూడు రకాల బూడిదను తోలుకుంటు జీవనం కొనసాగించేవాళ్ళం. కానీ బూడిద వున్న ప్రాంతం మొత్తం 1/70 పరిధిలో ఉంది. కాబట్టి కేవలం కేటీపీఎస్ ప్రభావిత ఏరియాలోని గిరిజనులకే ఇవ్వాలని కొందరు కోర్ట్‌కు వెళ్ళితే న్యాయ స్థానం కూడ ఎఫెక్ట్ ఏరియా లోని గిరిజనులకే ఇవ్వాలని తీర్పు ఇచ్చినది. ఆ తీర్పు ప్రకారం ఎఫెక్ట్ ఏరియాల నుండి గతంలో బూడిద తరలింపు కాంట్రాక్టర్ పనులు చేసుకునే అన్ని అర్హతలు ఉన్న సుమారు 30 మందికి పైగా టెండర్‌లో పాల్గొని టెండర్‌లు దక్కించుకున్న మా గ్రామాలకు సంబంధించిన ముగ్గురు కొందరితో చేతులు కలిపి కోర్టుల్లో మిగిలిన వారి మీద తప్పుడు కేసులు వేస్తు అన్ని అర్హతలు ఉన్న మాకు బూడిద తోలుకునే అవకాశం కల్పించడం లేదు. కేవలం ఒక ముగ్గురు మాత్రమే పై స్థాయి రాజకీయ నాయకులతో వారి అండదండలతో బూడిద తోలుకుంటున్నారు. గత అనేక సంవత్సరాలుగా బూడిద తరలింపు చేసుకుంటు జీవిస్తున్న మా కుటుంబాలు ఈ పని ఆగిపోవడం తో రోడ్డున పడ్డాయి. దయచేసి జెన్కో ఉన్నత అధికారులు ఇక్కడ జరుగుతున్న విషయాల పై ద్రుష్టి పెట్టి అర్హత ఉన్న ప్రతి బూడిద కాంట్రాక్టర్‌కు తక్షణమే బూడిద తరలింపునకు అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాము.

## మూడు నెలల వేసవికాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం: ఎస్ఈ మహేందర్

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 6 - ప్రభాతవార్త:**

గత మూడు నెలల నుంచి వేసవిఇకాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని కొత్తగూడెం ఎస్ఈ మహేందర్ తెలిపారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మామకన్ను (గుండాల మండలం), గుండాల, ఆళ్లపల్లి, సత్యనారాయణ పురం (చర్ల) ప్రాంతాల్లో అధనంగా నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని అన్నారు. అదే విధంగా 33/11 కేవీ సబ్ స్టేషన్ పాల్వంచ, మల్కారం (దమ్మపేట), అంకంపాలెం (దమ్మపేట), లింగాలపల్లి (దమ్మపేట), నారంవారిగూడెం (అశ్వారావుపేట) ఐదు ప్రాంతాల్లో కూడా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సమయంలో కానీ, మెయింటినెన్స్ సమయంలో కానీ, ఇతర కారణాల చేత కానీ ఒక లైన్‌లో లేదా సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ఆయా లైన్ లేదా సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.




## పేద విద్యార్థి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం

**పాల్వంచ టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:**



ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్షంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను తన మామఅత్త అయినా వెంపటి నరసింహారావు, అనసూయమ్మ జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని మునిసిపల్ డి ఈ స్వరూపరాణి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న తిరుమలరావు పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి స్వరూపరాణి చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయంనీ అన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు సహాయం అందజేయడం చాలా సంతోషకర అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సందర్భంగా సాయిబాబా ను స్వరూపరాణి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న,బి వి సత్యనారాయణ, జకరయ్య, పద్మ, లక్ష్మి, ఆదినారాయణ, శంకర్, వెంకన్న, శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, అల్లి వేంకటేశ్వర్లు, టిడిపి నాయకులు నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## జెన్కో నిబంధనల ప్రకారమే యాష్ టెండర్లు కేటాయింపు

**- విలేఖరుల సమావేశంలో భట్టు లక్ష్మణ్ వెల్లడి**

**పాల్వంచ టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:**

కేటీపీఎస్ కు సంబంధించిన బూడిదను టీజీ జెన్కో నిబంధన ప్రకారమే కాలుష్య ప్రభావితగా గ్రామాలకు చెందిన వారికే టెండర్లను కేటాయించి కేటాయించడం జరిగిందని గిరిజన కాంట్రాక్టర్ భట్టు లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కే టి పి ఎస్ కు సంబంధించిన బూడిదను గతంలో గిరిజన ఇతరులు టెండర్లు దక్కించుకున్నారని, ఈ విషయంపై కాలుష్య గ్రామాలకు చెందిన బట్టు కృష్ణ, గుగులోతు రాంబాబులతో పాటు తాను కూడా హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అన్నారు. కోర్టు తీర్పు ప్రకారం టీజీ జెన్కోకు కాలుష్య ప్రభావిత గ్రామాలకు చెందిన తమకు కేటిపిఎస్‌కు చెందిన బూడిదను కొనుక్కునీ అమ్ముకునే (సేల్) అనుమతి ఇవ్వడం జరిగింది. ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని అన్నారు. దీనిలో దీనిపై కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణ చేస్తూ రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కాలుష్య ప్రభావిత ప్రాంతం చెందిన సభ్యులు బట్టు వీరన్న, పరీషాప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వరుసగా మట్టి లారీల రాకపోకలు

**- దుమ్ముతో నిండిపోతున్న దుకాణాలు**

**- అనారోగ్యానికి గురవుతున్న వ్యాపారులు, ప్రజలు**

**- రోడ్డుపై నామమాత్రంగా నీళ్లు చల్లుతున్న కాంట్రాక్టర్**

(మధిరరూరల్-ప్రభాతవార్త):



రైల్వేశాఖ నూతనంగా నిర్మిస్తున్న మూడో లైన్ రైల్వే ట్రాక్ పనులకు నిరంతరాయంగా మట్టిని టిప్పర్లు, లారీలతో రవాణా చేస్తుండటంతో దుమ్ము లేచి దుకాణదారులు, ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి పలు ప్రాంతాల నుంచి మట్టి, కంకర లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నారు. అయితే లారీలు, టిప్పర్లు తిరిగే సమయంలో దుమ్ము లేవకుండా వాటర్ క్యూరింగ్ చేయాల్సిన కాంట్రాక్టర్ తూతూమంత్రంగా నీళ్లు చల్లుతుండటంతో వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము లేచి దుకాణాల్లోకి చేరుతుండటంతో దుమ్ము పేరుకుపోయి మురికిగా మారుతుండటంతో ఎవరూ కొనుగోలు చేయడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే గేటు ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. దుమ్ము లేవడం వలన దుకాణాల్లో ఉంటున్న వ్యాపారులతోపాటు ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఈ రోడ్డు పక్కనే సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కూడా ఉండటంతో కోర్టుకు వచ్చే వారు సైతం ఈ దుమ్ము వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అధిక లోడ్‌తో ఉన్న టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ నిరంతరం వాటర్‌క్యూరింగ్ చేయడంతోపాటు రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు..

**- విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి**

మధిర మార్చి 6 ప్రభాతవార్త :



జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరా ను కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరిగిందని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు. గురువారం ఆయన మధిర సబ్ డివిజన్లో పర్యటించారు. పట్టణంలోని సుందరయ్య నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ఆయన ప్రారంభించారు. మధిరలోని సబ్ స్టేషన్లను పరిశీలించిన ఆయన నిరంతర విద్యుత్ సరఫరాకు సంబంధించి ఇటీవల చేపట్టిన పలు కార్యక్రమాలను డిఇ బండి శ్రీనివాస్, ఏడిఈ అనురాధలను అడిగి తెలుసుకున్నారు. గతంలో మధిర సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ విద్యుత్ అంతరాయాలు కొనసాగేవని ప్రస్తుతం పవర్ గ్రిడ్ ద్వారా పెద్దగోపతి వద్ద ఏర్పాటుచేసిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరాను కొనసాగించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో ప్రస్తుత వేసవిలో విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకం లేకుండా నిరంతరం సరఫరాను కొనసాగించే దిశగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యుత్ డిమాండ్ కు అనుకూలంగా లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే విద్యుత్ సమస్యలు ఎదురైన తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక వాహనం తో పాటు ఒక ట్రాన్స్ఫార్మర్ అత్యవసర విద్యుత్ పరికరాలు యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఎస్ ఇ శ్రీనివాస చారి తెలిపారు. ప్రతి సబ్ స్టేషన్ పరిధిలో సిబ్బంది అధికారులు పూర్తి పర్యవేక్షణతో నిరంతరం అందుబాటులో ఉండాలని ఆయన ఈ సందర్భంగా విద్యుత్ యంత్రాంగానికి సూచించారు. జిల్లా ఎస్ ఇ గా విధుల్లో చేరిన తర్వాత తొలిసారి మధిరకు వచ్చిన ఆయనకు వైరా డివిజన్ ఇంజనీర్ బండి శ్రీనివాస్, మధిర ఏ డి ఈ అనురాధ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి కిరణ్ కుమార్, మధిర టౌన్ ,రూరల్ ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్. మైథిలి విద్యుత్ శాఖ రెవెన్యూ ఆఫీస్ ఏఏఓ కే. రాజేశ్వరి, జేఏఓ డి. వినయ్ మధిర టౌన్ ఫోర్ మెన్ వి. రఘు, సిహెచ్. శ్రీధర్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గుత్తి కోయ గుంపులలో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఎా ల్ ఎో స్ట ల్ దర్శనమిచ్చాయి. మావోయిస్టులు వద్దు పోలీసులు ముద్దు అంటున్న యువత అంటూ ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొని ఉంది.




## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ముదిగొండ ప్రభాతవార్త :



ముదిగొండ మండలంలో మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం పర్యటించారు. అనంతరం 28 కోట్లతో నిర్మించనున్న ముదిగొండ టు వల్లభి 5 కిలోమీటర్ల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి వల్ల ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అభివృద్ధి పనులు చరవేగంగా అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆర్డీవో నరసింహారావు, తాసిల్దార్ సునీత ఎలిజిబిత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మండల అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే రైతు మహాసభను జయప్రదం చేయండి

మధిర మార్చి 6 ప్రభాతవార్త :



ఈనెల 20వ న వైరాలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా సి పి ఐ కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి పిలుపునిచ్చారు. గురువారం మధిర మండలం మడుపల్లి గ్రామంలో పుచ్చకాయల గాంధీ అధ్యక్షత జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ, పాలకులవైఖరి కారణంగా వ్యవసాయ రంగం పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లో నెట్టి వేయబడి వ్యవసాయం సాగు సంక్షోభంలోకి కూరుకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ రంగం దెబ్బ తినడంతో అన్ని రంగాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం నిలబడాలంటే సోమనాథ కమిటీ సిఫారసులు అమలు చేయడమే శరణ్యమని వారు పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు మహమ్మద్ అబ్దుల్ రహీం ఊట్ల కొండలరావు, యంగల ఆనంద్ రావు, పంగి శేషగిరిరావు పెమళ్ళపలి ప్రకాష్ రావు తదితరులు పాల్గొనగా రైతు సంఘం మడుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా గోపాలరావు కార్యదర్శిగా ఎస్.కె సాబ్ జాన్ తో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులను ఈ గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.




## విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు చారికి ఘన స్వాగతం

**- స్వాగతం పలికిన వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, వైరా డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్, బోనకల్ అసిస్టెంట్ ఇంజనీర్‌లు**

బోనకల్ , ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గా ఇటీవల బాధ్యతలు చేపట్టి తొలిసారిగా బోనకల్ సెక్షన్ కి విచ్చేసిన సందర్భంగా వైరా డివిజన్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, బోనకల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి.మనోహర్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. అనంతరం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు చారి గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ సౌర విద్యుత్ వల్ల కాలుష్యాన్ని తగ్గిస్తూ విద్యుత్ ఉత్పత్తిని పెంచుతూ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటుందని, మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు, వ్యవసాయ మోటార్ బిల్లు ,వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, బోనకల్ విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్, లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి, లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అన్మాండ్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్ ,బోనకల్, రావినూతల, చిరునోమల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను 100 వసూలు చేయాలి

**- డిపిఓ శ్రీమతి ఆశాలత, ఆర్డీవో రాంబాబు**

బోనకల్. ప్రభాతవార్త:



బోనకల్ మండల పరిషత్ కార్యాలయం నందు డిపిఓ శ్రీమతి ఆశాలత .డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు మండల పరిషత్ కార్యాలయం బోనకల్లు నందు చింతకాని.బోనకల్లు మండలముల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం గురువారం జరిగింది. మార్చి 20 వరకు ఇంటి పన్నుల వసూళ్లు 100 పూర్తి చేయాలని, ట్రేడ్ లైసెన్సులు గ్రామపంచాయతీ అన్నింటిలలో షాపులన్నింటికీ లైసెన్సులు తీసుకొని రెన్యువల్ చేయించాలని మరియు వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా అన్ని జీపీలలో చలివేంద్రములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలలో ఎక్కడ నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకొనాలని, ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ కింద అందరికీ గ్రామ పంచాయతీల వారీగా ఎల్ఆర్ఎస్ వెంటనే పూర్తి చేయాలని పలు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో శ్రీమతి రుణావత్ రమాదేవి. ఎంపీవో వివిఎస్ శాస్త్రి. చింతకాని ఎంపీఓ పర్వీన్ కైసర్, బోనకల్లు మండలం కంప్యూటర్ ఆపరేటర్లు ఈ సమావేశం నందు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు

-కళ్యాణ వేడుకలను దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలి
-పకడ్బందీగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి
-ఈ నెల 31లోపు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి
-భక్తులు గోదావరి లోపలికి వెళ్ళకుండా పటిష్ఠ చర్యలు
-2వేలమంది పోలీసులతో మూడంచెల భద్రత
-ప్రముఖుల కొరకు మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేయాలి
-వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలి
చేసే అధిక ధరలు నియంత్రించాలి
-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటేల్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75 టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్‌లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని, ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డిఈకు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్లో దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కల్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్క ృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలళ్ళ పట్ల అప్రమత్తం చేస్తూ ఉండాలి

-ఎస్పీ రోహిత్ రాజు

బూర్గంపహాడ్, మార్చి 7 , ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, అదనపు ఎస్ఐ నాగబిక్షం ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్ వినూత్న తీర్పు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం జ్యుడిషియల్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్ గురువారం వినూత్న తీర్పును ఇచ్చారు. ఇటీవల భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, బూర్గంపాడు పోలీసుస్టేషన్‌ల నుంచి కోడి పందాలు పేకాట, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముద్దాయిలకు జరిమానా తోపాటు కమ్యూనిటీ సర్వీస్ లో భాగంగా ఎస్టి బాలుర గృహమును, పరిసరాలను శుభ్రం చేయమని జడ్జి సూచించారు. న్యాయమూర్తి సూచనల మేరకు ముద్దాయిలు హాస్టల్ పరిసరాలను శుభ్రం చేశారు.

## రెండవ రోజు ద్వితీయ సంవత్సర పరీక్ష ప్రశాంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు దుమ్ముగూడెం మండలంలో రెండవసరోజు ప్రశాంతంగా సాగాయి. జనరల్ విభాగంలో 202 మందికి గాను, ముగ్గురు గైర్హాజర్ కాగా ఒకేషనల్ విభాగంలో 71 నందికి గాను 13మంది గైర్హాజరు అయ్యారు. మొత్తం 273మందికి గాను 16మంది గైర్హాజర్ కాగా 257 మంది హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ వై. మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష ప్రారంభం సమయం నుండి నుండి చివరి సమయం వరకు సీఐ, ఎస్సైలు పర్యవేక్షించారు. సీఐ అశోక్‌కుమార్ పోలీస్ సిబ్బందితో విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ స్వాధీనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ట్రాక్టర్ పోలీసులను చూసి వెనకకు తిప్పుకుని వెళ్ళడాన్ని గమనించిన పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌ను డ్రైవర్‌ను విచారించగా చర్ల మండలం ఆర్.కొత్తగూడెంకు చెందిన ఏనూటి రమేష్ అని, ఇతను అధిక ధనార్జనకు అలవాటు పడి అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లు ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. దీంతో ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీపీఆర్ విధానంపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్)లో భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం సీపీఆర్ విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతయ్య ఆధ్వర్యంలో బీటీపీఎస్ వైద్యులు మనోహర్, మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు నిఖిల్ ఉద్యోగులు, కార్మికులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామంలో మలేరియా సర్వేలైన్స్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో మలేరియాపై సర్వేలైన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రెండు ఎమ్మెల్సీ సీట్లు గెలవడంపట్ల హర్షం

**- బీజేపీ పట్టణ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ సీట్లు గెలవడంపట్ల ఆపార్టీ మణుగూరు పట్టణ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎన్నికల్లో మలక కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయవాది పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కొత్తగూడెం లీగల్, మార్చి 6 – ప్రభాతవార్త:




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయవాది పరిషత్ రాష్ట్ర కమిటీ సూచన మేరకు భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు మహిళా న్యాయవాదులకు పోటీ జరిగింది.సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు ముఖ్య అతిథిగా పాల్గొనగ న్యాయవాది పరిషద్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్ రావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొత్తగూడెం బార్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ అతిథి సందేశాన్ని అందించారు.ఈ పోటీలో మహిళలకు రాజ్యాంగ హక్కులు, ఇతర మహిళా చట్టాలపై పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. పోటీలో కె. బిందు మొదటి బహుమతి, నాగ స్రవంతి రెండవ బహుమతి, ఆర్తి, శ్వేత మూడవ స్థానం కైవసం చేసుకున్నారు. లక్ష్మి సరిత, సుజాత కనసొలేషన్ బహుమతి పొందారు.మహిళా రిప్రెసెంటేటివ్ ప్రతిభ ఆర్గనైజర్స్ కు కార్యక్రమ నిర్వహణకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ మహిళా నాయవాదులు మనోరమ, సునంద, భానుప్రియ, అన్నపూర్ణ, పర్వీన్, సుజాత, శ్వేత, సంధ్య, నీలవేణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ పిల్లి వేణు వాసురావు, పాండు రంగ విఠల్, దేవేందర్, గయకుమార్, కృష్ణ చేపట్టారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్లపై పరిశీలించాలి

**-మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :




మణుగూరు పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్లపై పునఃపరిశీలన చేయాలని కోరుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. తొలుత ఇటీవల నూతన మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు దోసపాటి వెంకటేశ్వరరావు, దండా రాధకృష్ణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘంనేత వి. కృష్ణం రాజు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీ సమస్యలు పరిష్కరించాలని ఏరియా ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టీయేసీ) నేత వి. కృష్ణంరాజు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీని సదర్శించి అక్కడి పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. తన దృష్టికి కార్మికులు తీసుకువచ్చిన ప్రతి సమస్యను యాజమాన్యం వద్దకు తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు శ్యామ్ వర్మ, నరేష్, అజిత్, సదానందం, శివకుమార్, రమేష్, డేవిడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వరుని హుండీ లెక్కింపు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆలయం హుండీ లెక్కింపు ఆదాయం రూ.1,31,519, పూజల ద్వారా రూ.1,17,625, దర్శనం టికెట్ ద్వారా రూ.94,300, మొత్తం ఆదాయం రూ. 3,43,444 వచ్చినట్లు శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ కూచిపూడిబాబు తెలిపారు.




## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాతవార్త, మార్చి 6 :



నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని అమరారం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ నాగులమ్మ మహా జాతర నిర్వాహకుల ఆహ్వానం మేరకు జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం పినపాక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరావు తండ్రి రామయ్య దశదిన కార్యక్రమంలో అయన పాల్గొని రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



పినపాక ఏజెన్సీలోని మణుగూరు. అశ్వాపురం, పినపాక మండలాల్లోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషన, మిడిదొడ్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌రెడ్డి, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూల్ విద్యార్థి ఎస్డీ ఇంతియాజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ డిపార్టమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎస్. రమేష్, ప్రధానోపాధ్యాయురాలు ఈజీ స్వరూపరాణి గురువారం తెలిపారు. ప్రత్యేకంగా స్కూల్ ఆవరణంలో విద్యార్థి ఇంతియాజ్‌ను, గైడ్ టీచర్ మమతను అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలి

**- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, మార్చి 6 – ప్రభాతవార్త:**




ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి పెండింగ్ దరఖాస్తులపైన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జెడ్పి సీఈవో నాగలక్ష్మీ, పిడి హౌసింగ్ శంకర్, ఆర్డీవో, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మరియు ఎంపీవోలతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని, వచ్చిన దరఖాస్తులను మూడు జాబితాలుగా ఎల్ 1 ఎల్2 మరియు ఎల్ 3 గా విభజించాలని ఆదేశించారు. పేదల్లో అత్యంత పేదలకు, దివ్యాంగులు మరియు ఏ ఆధారం లేని వారికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్‌కు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్

ఫీజులో రాయితీ వర్తిస్తుందని అయన అన్నారు.ప్రజల ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ సంఖ్యలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి మాడ్యూల్ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ స్థాయిల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సత్వరమై పూర్తి చేయాలని అధికారంలో ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారం రోజుల్లో ధరణి మాడ్యూల్లో పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# మద్యం దందా పై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయాలి

**- జిల్లాలో చేతులు మారుతున్న వందల కోట్లు**

**- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

**టేకులపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం సేవా ఘడ్ యందు ఉన్న సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ.... నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు నియోజకవర్గం లో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇలా జిల్లాలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు1/70 యాక్ట్, పీసా చట్టాలు ఆములలో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో కుటుంబాలలోఘర్షణలకుపాల్పడుతున్నారు. సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరఫున ఇల్లందు ఎక్సైజ్ శాఖ సిఐ కి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది మరియు ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇది దేనికి నిదర్శనం అనేది ఎక్సైజ్ శాఖ తెలపాలని అన్నారు మద్యం సిండికేట్ దందాపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్, నాయక్ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు, నాయక్ జిల్లా కార్యదర్శి భదవత్ సురేష్, నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలు నాయక్ ,మండల కార్యదర్శి లక్పతి నాయక్ ,ఉపాధ్యక్షులు లక్ష్మీపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టేకులపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:**



పలు శుభకార్యాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టేకులపల్లి మండలం తడికలపూడి గ్రామం నందు అరేం పెద్ద బాబు జయంవమ్మ(లేటం) కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గారు, నాయకులు చిట్టిబాబు,ఈది గణేష్,ఊకె సత్యం, బుచ్చి రాములు, నరేందర్, రాజేష్,సుభాష్ చంద్ర బోస్,బానోత్ రవి,గాంధీ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

గురువారం టేకులపల్లి మండలం నందు తావుర్యతండా ప్రీమియర్ లీగ్ సీసన్1 క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా హాజరై టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, చిట్టిబాబు, బానోత్ రవి,సుభాష్ చంద్ర బోస్, తేజవత్ మంగీలాల్, రమేష్, భూక్యా రమేష్, టి. సురేష్, దేవా, ఉమేష్, బీముడు, ప్రసాద్, రాముడు, బాలు, బాబు, గాంధీ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# టీచర్స్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో బీజేపీ ఘనవిజయం

**- బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హతిరామ్ నాయక్**

**టేకులపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:**



బీజేపీ టేకులపల్లి మండల కమిటీ అధ్యక్షులు తేజావత్ శంభూ ఆద్వర్యంలో కరీంనగర్ నిజాంబాద్ మెదక్ ఆదిలాబాద్ టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో మల్కా కొమరయ్య , చిన్నపాయల అంజి రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా స్తానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనను చూసి ఏ ఎలక్షన్ జరిగిన బీజేపీ గెలుపొందుతున్నదని భారత దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలపడమే మోడీ లక్ష్యం అని తెలియజేశారు రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , ఎంపీ ఈటెల రాజేందర్ కృషి వలన, బీజేపీ ఎంపీ లు, ఎంఎల్ఏ ల కృషి వలన ఘన విజయం సాధించారు అని తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్లకు స్వీట్లు పంపిణీ చేసీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ద్రవ్ సింగ్ ,బాలాజీ నాయక్ ,ప్రధాన కార్యదర్శి సురేష్ ,అప్పారావు ,నరేష్, జామాల్, సురా, పార్వతీ, సీతా, సుహాసిని ,కుమారి, ఉమా, విజయ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఇల్లందు, మార్చి 6, ప్రభాతవార్త:**




బాలికలు చదువుకుంటేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సమితి చైర్ పర్సన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు.18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని సూచించారు. గతంలో చిన్న వయసులోనే వివాహాలు జరిగేవని, ప్రస్తుత కాలంలో అలాంటివి దాదాపుగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. బాలికలు చదువుపై శ్రద్ధ వహిస్తేనే జీవితం సంతోషంగా ఉంటుందన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువకుడిపై పైశాచిక దాడి

- భయాందోళనలో పట్వారిగూడెం
- వైద్యశాలలో మృతిచెందిన సున్నం శివ
- అక్రమసంబంధాలే కారణమంటున్న స్థానికులు
- విచారణ చేపట్టిన పోలీసులు
- స్టేషన్‌లో కేసు నమోదు

**దమ్మపేట రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :**



అనుమానం తో ఓ యువకుడిపై పైశాచికంగా దాడి చేసిన ఘటన మండల పరిదిలోని పట్వారిగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. దాడిలో యువకుడు మృతిచెందాడు. దీంతో పట్వారిగూడెం గ్రామ ప్రజలు భయాందోళనలో ఉన్నారు. మారుమూల పల్లెల్లో దారుణంగా దాడులు చేసి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్వారిగూడెం గ్రామానికి చెందిన సున్నం శివ (25) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. యూనియన్ కార్యక్రమం నిమిత్తం దగ్గరలో ఉన్న గండి వద్దకు ఆటో కార్మికులతో వెళ్ళాడు. యూనియన్ సమావేశం పూర్తిచేసుకొని దగ్గరలో ఉన్న ఆర్లపెంట గ్రామంలో తన మిత్రుడు ని కలుసుకోవడం కోసం ఓ నివాసం వద్దకు వెళ్ళాడు. అప్పటికే శివ పై అనుమానం ఉన్న మరొక వ్యక్తి శివను గమనిస్తున్నాడు. అనుమానితుడి ఆలోచన ప్రకారం తన భార్య వద్దకే వచ్చి ఉండొచ్చుననే అనుమానం బలంగా చేకూరడంతో ఇనుపరాడ్డుతో మృతుని తలపై, కాళ్ళపై పైశాచికంగా దాడి చేసినట్లు తెలుస్తుంది. ఎవరికి అనుమానం రాకుండా ఆర్లపెంట శివారులోని ఓ రోడ్డు ప్రక్కన పడేసి ఉంచడంతో మృతుని స్నేహితుడు అటుగా వస్తున్న క్రమంలో గమనించి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ వైద్యశాల కు తరలించారు. దాడి బలంగా చేయడంతో కొన్ని అవయవాలు ఛిద్రం ఐనట్లు తెలుసుకొని , మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి పట్టణానికి తరలించారు. అక్కడి నుండి ఖమ్మం వైద్యశాలకు తరలించారు. వైద్యం చేస్తున్నక్రమంలోనే తెల్లవారురుఝాము సమయంలో మృతి చెందినట్లు కుటుంభీకులు తెలిపారు. ఈ విషయమై మృతుని సోదరి సున్నం రాజేశ్వరి దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా యసై. సాయికిషోర్ రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మండలంలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ బృందం

- బాలిక టాయిలెట్స్ ఆవశ్యకత, నిర్మాణాలపై ఆరా

**ములకలపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ సూచన మేరకు బాలికలకు టాయిలెట్స్ లేని పాఠశాలల్లో యుద్ధప్రాతిపదికన నిర్మించేందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి జిల్లా కోఆర్డినేటర్‌లు ఎన్ సతీష్ కుమార్, ఎస్‌కె సైదులు మండలంలో పర్యటించి పాఠశాలలను సందర్శించారు. గురువారం మండలంలో మాదారం యుపిఎస్ పాఠశాల, విజయపురి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాల, ములకలపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలను సందర్శించి బాలికల టాయిలెట్స్ ఆవశ్యకతపై సంబంధిత పాఠశాలల ఆవరణలను పరిశీలించి ప్రణాళికను రూపొందించారు. ఇదే క్రమంలో మన ఊరు – మన బడి కింద మంజూరైన పనుల యొక్క పురోగతి, ఆగిపోయిన పనులు ఏ స్థాయిలో ఆగినాయో, ఎందుకు ఆగినాయో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష జరిపారు. మద్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించి భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యత కలిగిన ఆహారాన్ని మద్యాహ్నభోజనంలో అందించాలని వంట ఏజెన్సీ వారికి, హెచ్‌ఎంలకు సూచించారు. అదే విధంగా పాఠశాలల్లోని క్రీడా కిట్‌లు, పాఠశాలల శానిటేషన్ కిట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జి సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం లత, టిజిడబ్ల్యూ ఐడిసి ఎఇ రాజగోపాల్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మరంపూడి పుల్లారావుకు ఘన నివాళి

**దమ్మపేట, మార్చి 6 ప్రభాతవార్త:**



సిపిఎం నాయకులు కామ్రేడ్ మోరంపూడి పుల్లారావు ప్రథమ వర్థంతి పురస్కరించుకొని మండల సిపిఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పుల్లారావు ప్రథమ వర్థంతి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మోరంపూడి తన జీవితమంతా రైతులు, వ్యవసాయ కూలీలు, కష్టజీవుల సమస్యలు పరిష్కారం కోసమే పనిచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సిపిఎం బాటలో, ఎర్రజెండా నీడలో తాను నమ్మి ఆశాయాల సాధనకోసం అహర్ణిశలు కృషిచేశారని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జనం రోడ్డెక్కితే తీవ్రమైన నిర్బంధాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై మోరంపూడి అలుపెరుగని పోరాటాలు చేశారని ఆయన సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్ళమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పిట్టల అర్జున్, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, యంద్రాతి అప్పారావు, కొలికపోగు శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, కేశవరావు, కొప్పుల శ్రీను, రామ్‌ప్రసాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నైపుణ్య సాధనే లక్ష్యం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 6 ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఎంఇఓ పి ప్రసాదరావు కోరారు. గురువారం స్థానిక పేరాయిగూడెం పంచాయతీలోని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలనుండి కథలు చెప్పడం, క్విజ్, వ్యాసరచన, వకృత్వం పాటలు పాడటం, గుర్తుంచుకోవడం వంటి సామర్థ్యాలపై పలు రకాల పరీక్షలను నిర్వహించి మండల స్థాయి విజేతలను గుర్తించారు. ముందుగా ఎఫ్‌ఎల్‌ఎన్ మానిటరింగ్ కార్యక్రమ అమలులో భాగంగా మండల స్థాయి మొదటి బహుమతి పొందిన నందమూరి నగర్ పాఠశాల, యుపిఎస్ నారంవారిగూడెం పాఠశాలలకు మొదటి బహుమతి బహుకరించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. అనంతరం ఏడు రకాల అంశాలతో కూడిన మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపిక చేసి విద్యార్థులకు ప్రశంశా పత్రాలు, నగదు పారితోషకం అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పి హరిత, ఎన్ కొండలరావు, పి వీరేశ్వరావు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.






# సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మార్చి 6 ప్రభాతవార్త:**



నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టగా పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపికైన పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి చేపట్టిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని మొండివర్రె కాలనీలో కొబ్బరికాయ కొట్టి బేతం రవి– నాగలక్ష్మిల ఇంటికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగానే రూ.5లక్షలతో పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు అందజేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్ర, హౌసింగ్ డిఇ సుబ్రహ్మణ్యం, ఎఇ రాము, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, ఎస్‌ఎంసి ఛైర్మన్ వాసం రాణి, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి



**దమ్మపేట, మార్చి 6 ప్రభాతవార్త:**

మహిళలపై జరుగుతున దాడులకు, అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళ సంఘం తోడెం దుర్గమ్మ పిలుపునిచ్చారు. గురువారం స్తానిక సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం మార్చి 8 సందర్భంగా సభను నిర్వహించారు. గంగాధర నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళ పోరాట దినం ఆవిర్భవించి 114ఏళ్లు అయినా ఐదేళ్ళ పసిపాపల నుండి పండు ముసలి వరకూ ఎవరికి రక్షణ లేదని మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు నామమాత్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్‌లో జూనియర్ డాక్టర్ అభయ హత్య ఘటనపై దేశవ్యాప్తంగా నిందితులను శిక్షించాలని ఆందోళన చేసిన క్రమంలో ఒకరిని మాత్రమే బాధ్యులను చేస్తూ యంత్రాంగం చేతులు దులుపుకోవడం జరిగిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో పరువు హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేరగాళ్లకు కఠిన శిక్షలు తప్పవని ప్రధాని మోడీ హెచ్చరించారని కాని సమాజంలో మార్పులు ఎక్కడా లేవన్నారు. ఈ దాడులకు, పరువు హత్యలకు వ్యతిరేకంగా మహిళ లోకం నడుంబిగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూపా సరోజిని, జుంజనూరి ముక్తేశ్వరి, పెళ్ళూరి మంగ, పర్వతం జ్యోతి, పవిత్ర, సోడెం కుమారి, దారబోయిన లక్ష్మి, దారబోయిన మంగ, తాటి రాఘవమ్మ, టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేడిత ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ

- తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులను ప్రాణత్యాగం చేసిన పార్టీ సిపిఐ

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు

- బిజెపి మత తత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ

వేంసూర్.మార్చి 6,ప్రభాతవార్త: భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి అనేక పోరాటాలు నిర్వహించిందని,పేదల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ మాత్రమే అని తెలంగాణలో సాయుధ పోరాటం నిర్వహించి 4500 మంది కమ్యూనిస్టుల ఆత్మ అర్పణంతో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు.సిపిఐ వేంసూరు,ఎర్రగుంటపాడు గ్రామ శాఖ మహాసభల సందర్భంగా పార్టీ జెండాను కామ్రేడ్ సింగు నరసింహారావు ఆవిష్కరించారు.అనంతరం తుమ్మల శీను,కూతాడి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దున్నేవాడికి భూమి కావాలని బ్యాంకులో జాతీయ కరణ కోసం మహిళలకు ఓటు హక్కు కోసం మహిళలకు ఆస్తిలో వాటా కోసం,ఈ దేశంలో కార్మిక వర్గ రక్షణ కోసం పేదలు,రైతులు కష్టజీవులు కార్మిక వర్గ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని,సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు ఈ సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.అందులో భాగంగా గ్రామ శాఖ మహాసభలు మండల మహాసభలు జిల్లా మహాసభలు రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు 2005



డిసెంబర్ 26వ తేదీ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు దీనికి 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.కాలంలో ప్రజా పోరాటాలను విస్తృత పరిచి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు పెరిగిపోయాయని,కులం మతం పేరుతో పేదలను వంచనకు గురి చేస్తున్నారని,మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ ఈ లౌకిక ప్రజాస్వామ్య ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని విచారణ చేయటానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు.రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను విస్తృత పరిచి ఉద్యమాన్ని ఉధృతం చేసి కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు.ఈ మహాసభలో నూతన కార్యదర్శులుగా వేంసూర్ శాఖ కార్యదర్శిగా ఎస్కే.లాల్ మహమ్మద్,ఎర్రగుంటపాడు శాఖ కార్యదర్శిగా తుమ్మల శీను లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యదర్శి ఎస్కే.రంజాన్ బి,లాల్ మహమ్మద్,హమీద్,అయేష,అంజమ్మ,వెంకటమ్మ,రమేష్,వెంకటేశ్వరరావు,చెన్నారావు,జమలమ్మ,అజయ్,చెంచమ్మ,వెంకటమ్మ,ప్రసాదం,శారద,సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఓబి ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించండి

- టీయుసిఐ నేతలు డిమాండ్

సత్తుపల్లి మార్చి6 ప్రభాతవార్త :




సత్తుపల్లి సింగరేణిఓబి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సివై పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ శరత్ డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో టీ యు సి ఐ కార్యాలయం లో గురువారం సింగరేణి ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వారికి ప్రతి నెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్ జీతంలో కట్ కాగానే మొబైల్లో మెసేజ్లు పంపించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికులకు లాగానే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఎల్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుకలకుంట రవి మాట్లాడుతూ, ఓబీలో కాంట్రాక్టు కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, వారికి ఆరోగ్య చెకప్ చేయించాలని, వేతనంతో కూడా సెలవులు ఇవ్వాలని కోరారు. అనంత ఓబీ ఆపరేటర్ల నూతన కార్యవర్గా నీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీఅమర్లపూడి శరత్ ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షులు గా సిహెచ్ వెంకటేష్ ఉపాధ్యక్షులుగా కె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా పి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఎం రాజా కోశాధికారిగా వి అశోక్ తో పాటు పదిమందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి రమేష్ రవికుమార్ మురళీకృష్ణ ప్రసాద్ రవి బాలరాజు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తిలో నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే

సత్తుపల్లి మార్చి 6 ప్రభాత వార్త :



సత్తుపల్లి మండలం, బి గంగారాం గ్రామం లో ఉన్న హెటిరో ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల లో నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే సందర్భం గా , ఫార్మా అన్వేషణ్ 2025 కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడినది .ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ రవి కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు దాని యొక్క ఆవశ్యకత గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాలకు కూడా ఫార్మసీ విద్య చేరాలని మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి ఉద్యోగాలు కల్పించటమే లక్ష్యం తో ఈ కళాశాలను స్థాపించారని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రం లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సహం గా పాల్గొని విజయవంతం చేసారు.

## బీఆర్ఎస్ పార్టీ కాలేండర్, జెండా ఆవిష్కరణ

పెనుబల్లి, మార్చి 06, ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి కేలండర్, డైరీలను గురువారం మండల కేంద్రమైన వియం. బంజర్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు కలిగిన ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల బీఆర్ఎస్ నాయకులు మందడపు అశోక్‌కుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, కొప్పుల గోవిందరావు, కొప్పుల రంగారావు, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, కనగాల సురేష్‌బాబు, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లి లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- కమిషనర్ నరసింహ, డిఈ రాములు

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రానున్న ఎండాకాలం దృష్ట్యా ప్రజలు మంచినీటి సమస్య రాకుండా నివారించడానికి ఇప్పటి నుండే ప్రత్యే చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ కె నరసింహ విద్యుత్ శాఖ డి ఈ ఎల్ రాములు తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు 40 బోర్ల ద్వారా మంచినీటిసౌకర్యం కల్పిస్తున్న దృష్ట్యా అట్టి బోర్లకు విద్యుత్ సౌకర్యం ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులతో పట్టణంలో గురువారం పరిశీలన చేయడం జరిగింది. పట్టణంలో ఉన్న 40 విద్యుత్తు బోర్లకు రానున్న ఎండాకాలంలో విద్యుత్ సమస్య అనేది తలెత్తకుండా ఉండేందుకు ఆ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు అప్రమత్తమయ్యారు. అలాగే సత్తుపల్లి పట్టణంలోని 100 పడకల హాస్పిటల్ నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఈ హాస్పటల్లో విద్యుత్ సౌకర్యం ఎలా ఉంది తదితర విషయాలను డ్యూటీలో ఉన్న డాక్టర్ సాత్విక్ తో కలిసి హాస్పిటల్లో వాటర్ సరఫరా విధానం గురించి మున్సిపల్ కమిషనర్ నరసింహన్ విద్యుత్ శాఖ డీఈ రాములు తో కలిసి పరిశీలించడం జరిగింది. పట్టణ ప్రజలతోపాటు నూతనంగా నిర్మించిన 100 పడకల హాస్పిటల్ లోని త్రాగునీరు సరఫరాకు మిషన్ భగీరథ వాటర్ తో పాటు పట్టణంలో ఉన్న 40 బోర్ల నుంచి కూడా నీటి సరఫరా అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్, విద్యుత్ శాఖ డిఇ లు తెలిపారు. కొత్త కమ్యూనిటీ హాస్పిటల్లో విద్య శాఖ ఇంజనీర్లు మరియు డ్యూటీ డాక్టర్ల యొక్క ఫోన్ నెంబర్లు డిస్ప్లేలో ఉంచాలని కమిషనర్, డీఈ,లు సూచించడం జరిగింది.

## డబల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలించిన డాక్టర్ మట్ట

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని జెవి ఆర్ పార్క్ ఎదురుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు లు గురువారం పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి వివిధ రకాల సమస్యలను డాక్టర్ మట్టా దయానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందబాబులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యల గురించి వారికి వివరించారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగింది. వీరి వెంట మున్సిపల్ ఏఈ సురేష్ కాంగ్రెస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు నరుకుల్లా అప్పారావు మహమ్మద్ కమల్ పాషా షేక్ రఫీ సారధి రెడ్డి కొత్తపల్లి శివ తదితరులు ఉన్నారు.

## బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు మహిళా దినోత్సవ కానుక

కొత్తగూడెం, మార్చి 6 - ప్రభాతవార్త: అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో గత ఏడాది నుంచి మహిళా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు ఫలించాయి. బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి గత నెల 25వ తేదీన అపెక్స్ కమిటీలో జరిగిన మీటింగ్‌లో ఈ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించగా ఈ నెల 6వ తేదీన లక్ష్మారెడ్డి కృషి ఫలితంగా కోలిండియా యాజమాన్యం ఈ మేరకు అధికారిక ఆదేశాలు జారీ చేసిందని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ తెలిపారు. ఇలాంటి విధానం కోలిండియా మాదిరిగా సింగరేణి సంస్థలో కూడా అమలు చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ సంఘ్ తరపున విజ్ఞప్తి చేశారు.

# మహిళల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): మహిళల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనా ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ, సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం మూటాపురం గ్రామం నందు ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా సాధికారత, స్వేచ్ఛ, సమానత్వం సాధించడమే లక్ష్యంగా ప్రతి యేటా మార్చి 8వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకుంటారని వారు చెప్పారు. ఐద్వా ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా జరిపిన పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కరించు కోగలిగినా అనేక సమస్యలు మహిళలను నిత్యం వేధిస్తున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా నేటి ఆధునిక సమాజంలో కూడా మహిళల పై నిత్యం దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, గృహ హింస పెరిగిపోతున్నదని వారు చెప్పారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాల పై మహిళలు అందరూ చైతన్యవంతం కావాలని వారు చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఐద్వా కార్యదర్శి బలుసు ప్రమీల, నాయకురాలు జ్యోతి, వీరమ్మ, పద్మకుమారి, సరస్వతి, వాని, వెంకటమ్మ, శౌర్య, రుక్మిణి, సరోజిని, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): ఈ నెల 9వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాయం) నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న 26వ నెలనెల ఉచిత వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిబిరంలో ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్ వైద్యులు డాక్టర్ కురెల్లి పవన్‌కళ్యాణ్ రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. రోగులు షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వైద్య శిబిరంకు రావాలన్నారు. బిపి, షుగర్ వ్యాధి రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకు రావాలనే సేవా దృక్పదంతో నెల నెల వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది సెల్ నెంబర్లు 9490098225, లేదా 90308 97480, లేదా 9949592544, లేదా 9110364581 లను సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కమిటి నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్‌లను ఆవిష్కరించిన మాస్‌లైన్ నేతలు



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): ఈ నెల 9వ తేదీన ఖమ్మం నగరం నందు జరుగనున్న సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రాయల సుభాష్‌చంద్రబోస్ (రవన్న) వర్ధంతిని జయప్రదం చేయాలని సిసిఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివి.జన్ కార్యదర్శి బందెల వెంకటయ్య పిలుపు నిచ్చారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రాయల సుభాష్‌చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు పోస్టర్‌లను సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు, చిర్రా బిక్షం, పగిడికత్తుల నాగేశ్వరారావు, కూరపాటి వెంకటేశ్వర్లు, గూడెల్లి పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటన జయప్రదం చేయండి

కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) : రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో పర్యటిస్తారని కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో ఉదయం 9.30గంటలకు సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అలాగే ఉదయం 10.30గంటలకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు తుర్కగూడెం, కేశ్వాపురం, గోపాలరావుపేట గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం వచ్చే ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రులు తప్పకుండా ఒక రెవెన్యూ స్టాంపు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఆయన సూచించారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి

కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) : రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల కొరకు పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పి, నేటికీ సంవత్సర కాలం గడిచినా ఇంతవరకు 6 గారెంటీలు ఎక్కడ సరిగ్గా అమల్లో లేవని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, కర్లబాబు, గన్యనాయక్, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీను, వెంకన్న, నరసింహారావు, వెంగళరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఉన్నం బ్రహ్మయ్య



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): ముజ్జుగూడెం గ్రామంకు చెందిన సిరికొండ ప్రభాకర్, పారిజాతం దంపతుల కుమారుడు వివాహంను పురస్కరించుకుని గురువారం ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా లోని తిరుమలగిరి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సన్నిదిలో నూతన వధూవరులు సతీష్ , అనూషలను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, పాపినేని వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవం ర్యాలీ



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్ధి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నేలకొండపల్లి నందు విజయోత్సవం ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ జండాలు చేతబట్టి నాయకులు, కార్యకర్తలు గ్రామ వీధులలో నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, భవనాసి దుర్గారావు, బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజెపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కళ్యాణం నాగేశ్వరరావు, పురాణం దివాకర్, అడపాల శ్రీను, అడపాల వీరబాబు, కంటి లక్ష్మీనారాయణ, గణపారపు గోపి, కొండ హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, ఎలిగేటి గిరి, గుండెపోగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య సంఘం నేతలు



నేలకొండపల్లి, మార్చి 6 (ప్రభాతవార్త): రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వకుంట సుజాత కుమారుడి వివాహంను పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ నందు నూతన వధూవరులు సాయిప్రభ, సౌమ్య దంపతులను నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కల్పన దంపతులు, స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకుడు రేగూరి హనుమంతరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాటున అడ్డగోలు వ్యాపారం..

**- అనుమతులతో మాకేంటి...**

**- చెలరేగిపోతున్న రియల్ మాఫియా..**

**- కొనుగోలు చేస్తే తప్పని తిప్పలు..**

*కొత్తగూడెం, మార్చి 6 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో అనుమతులు లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రాంతానికి చుంచుపల్లి మండలం అతి సమీపాన ఉండడంతో చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ, రామాంజనేయ కాలనీ, చుంచుపల్లి గ్రామపంచాయతీలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అడ్డగోలు గా వేసిన వెంచర్ల తో కొనుగోలుదారులను మోసగించడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు వ్యాపారస్తులు . చుంచుపల్లి మండలం చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల సర్వేనెంబర్ ... లోని వ్యవసాయ భూమి లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను చదును చేసి ఫ్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఏర్పడిన వెంచర్ కు సంబంధించిన వ్యాపారస్తులు ప్రభుత్వ ఐటిఐ కి సంబంధించిన



ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారంటూ ఆరోపణలు సైతం లేకపోలేదు. సరిగ్గా అదే ఐటిఐ కి ఆనుకుని వెనకాల భాగంలో ఈ నూతన వెంచర్ ఏర్పడడంతో దీనిలో ప్రభుత్వ స్థలం ఉందో లేదో ప్రభుత్వ అధికారులు తేల్చాల్సి ఉంది. గిరిజన ప్రాంతంలో భూమిని కొనుగోలు చేయాలంటే సమయస్ఫూర్తితో వ్యవహరించాలి లేదంటే అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. పంచాయతీ పాలకమండలి రద్దయి ప్రత్యేక అధికారి పాలన సాగుతున్న నేపథ్యంలో కొందరు వ్యాపారస్తులు ముఠాగా ఏర్పడి రాజకీయ పలుకుబడితో నిబంధనలకు, అనుమతులకు తిలోధాలు పలుకుతూ నూతన వెంచర్ కు శ్రీకారం చుట్టారు. రంగుల మయమైన బ్రోచర్లకు ఆకర్షితులై భూమిని కొనుగోలు చేస్తే



కొనుగోలుదారులకు భూమి కొన్న నాటినుండి ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు తిప్పలు తప్పవు. అనుమతి లు లేని వెంచర్లు వేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

**- పంచాయతీ కార్యదర్శి వివరణ..**

అనుమతులు లేని వెంచర్ పై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ కోరగా వెంచర్ కు సంబంధించి ఎలాంటి సమాచారం పంచాయతీ వద్ద లేదని, వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవని అంతేకాకుండా వెంచర్ కు సంబంధించిన అన్ని అనుమతి పాత్రాలను పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు...

# తల్లాడ డివిజన్‌కు చేరిన సీతారామ ప్రాజెక్ట్ నీళ్ళు

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

అపరభగీరధుడిగా పేరున్న రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల కృషితోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా తల్లాడ మండల రైతులకు ఎంతో లాభం జరగనుందని మండల నాయకులు కొనియాడారు. గురువారం మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు అనుమోలు బుద్ధి సాగర్, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, కొమ్మినేని ప్రభాకరరావు, రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గోదావరి జలాలు గురువారం తల్లాడ



మండలంకు చేరుకోవడంతో నాయకులు సాగర్ కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ జలాలు రాకపోయినా సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులను మెప్పించి ప్రభుత్వం ప్యాకేజి ప్రకటించకపోయినా తుమ్మల నాగేశ్వరరావు హామీతో రైతులు సాగర్ కాలువలకు భూములు ఇచ్చి పనులు వేగంగా జరగటంలో సహకరించిన అధికారులకు, రైతులకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తుమ్మల హామి ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రితో మాట్లాడి మెరుగైన ప్యాకేజి ఇప్పిస్తానని చెప్పిందే తడవుగా ఒకరిద్దరు రైతులు అడ్డు తగిలినా వారి ఇళ్ళకు వెళ్ళి తుమ్మల వారిని మెప్పించి కాలువ పనులు వేగం చేయించడంతో సాగర్ జలాలు తల్లాడ సబ్ డివిజన్‌కు చేరుకున్నాయని ఈ సందర్భంగా తుమ్మలకు మండల రైతులు ఋణపడి ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి వెంకటేశ్వరరావు, గోవిందు శ్రీను, వేమిశెట్టి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మెటీరియల్ పోసిన యాజమానికి 2వేలు ఫైన్



*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 6 ప్రభాత వార్త*

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 12 వ డివిజన్ బిల్లింగ్ కన్స్ట్రక్షన్ మెటీరియల్ రోడ్డు మీద వేసినందున వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్నందున భవన యజమానికి 2000 రూపాయలు జరిమానా మున్సిపల్ అధికారులు విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ ఐ శంకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ వేడుకలు



*కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో తిరుపతమ్మ తల్లి దేవాలయంలో తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఉత్సవ కమిటి సభ్యులు సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు అర్చకులు తుంగతుర్తి ప్రసాద్, సేవకులు పెరుగు అచ్చయ్య ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**- ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి**

**- ఇంటర్మీడియట్ విద్య ఇక మండల కేంద్రంలోనే**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

*కొత్తగూడెం/సుజాతనగర్, మార్చి 6 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది. పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాశారు. దేంతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా బాక్సింగ్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



*కొత్తగూడెం టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:*

గత 30 సంవత్సరాల నుండి బండారు ఎల్లయ్య హయాంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడి ఎంతోమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్ది వారికి రైల్వే, పోలీస్, ఆర్మీ, ఇతర రంగాల్లో స్థిరపడడానికి బాక్సింగ్ ఎంతో ఉపయోగపడింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సంఘ చైర్మన్‌గా లగడపాటి రమేష్, అధ్యక్షులుగా ఉదయ్ కాంత్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఎం. రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా వై. శివ సుబ్రహ్మణ్యం, ముఖ్య సలహాదారులుగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అయిన కె.సంజీవరావు గారు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారి అయిన సంగం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, ఎల్టా జిల్లా అధ్యక్షులు దస్తగిరి, చీఫ్ పాట్రన్‌గా హైకోర్టు అడ్వకేట్ అయిన యెర్రా కామేష్, జవహర్ రెడ్డి, మిత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ ఉపాధ్యక్షులుగా షమివుద్దిన్, శ్రీకాంత్,రమేష్, శంకర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీస్ గా ధారా నగేష్, అరుణ్ కుమార్, కన్నయ్య, శ్రీమూర్తులు,లీగల్ అడ్వైజర్ గా మారపాక రమేష్,ట్రెజరీగా రవీందర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మహేందర్, రతన్ సింగ్,దుర్గ,కిరణ్ కుమార్,శ్రీనివాస్,నవీన్ యశ్వంత్ గా జిల్లా కమిటీలో ఉన్నారు.

# చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

*ఖమ్మం, మార్చి 06, ప్రభాత వార్త*

:తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి హైదరాబాదు నందు నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 202526 సంవత్సరానికి మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి గురువారంతెలిపారు.కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జూలై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు.కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.